@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
# మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
సోమవారం 12 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## ఏపీలో ఘనంగా
# దసరా నవరాత్రి ఉత్సవాలు

వివిధ అలంకరణల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి

అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు

పదిరోజుల పాటు అమ్మవార్లు విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు



**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పదిరోజుల పాటు అమ్మవార్లు - మిగతా3లో

# విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

- ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం
- దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం
- అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు
- విజయవాడ ఉత్సవ్ 2.0తో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని సూచన
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష



**విజయవాడ**

విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. “ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి” అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో, వారి రాక వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. వీఐపీల రాకతో విధించే ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రజలకు ముందుగా తెలియజేయాలని, వారి ఇబ్బందులను తగ్గించేందుకు - మిగతా3లో



## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

## ఆర్థిక నేరాల కేసుల నుంచి
# తప్పించుకునేందుకే జగన్ కాలయాపన

- జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు: మంత్రి కొల్లు రవీంద్ర
- ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
- అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్




**విజయవాడ**

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు - మిగతా3లో



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



## ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- ‘ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం’
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

# అడవితల్లి బాట లక్ష్యం అదే

- గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటాయించాము
- అడవితల్లి బాట 2.0 ద్వారా రూ.2,052 కోట్లతో 2,569 పనులకు శ్రీకారం
- రంపచోడవరం నియోజకవర్గం కాకవాడ గ్రామసభలో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



**అమరావతి**

రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ముఖ్యంగా యువత భాగస్వాములై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కాకవాడలో అడవితల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించి, వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ‘అడవితల్లి బాట’ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. రహదారుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, - మిగతా3లో




## ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

# ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

దేశాభివృద్ధనే మంత్రంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని కొనియాడారు. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చినట్లు చెప్పారు. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. తమిళనాడు అభివృద్ధికి అండగా ఉండటంతో పాటు విజయ్ ప్రభుత్వానికి చేయూత అందిస్తామన్నారు. చెన్నైలో రూ.13 వేల కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో 5 నగరాలకే పరిమితమైన మెట్రో రైలు సేవలు ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయని గుర్తు చేశారు. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. "కొన్ని రోజుల క్రితం మీ అందరి ఆశీస్సులతో ప్రభుత్వాధినేతగా నేను 25 ఏళ్ల ముఖ్యమైన మైలురాయిని పూర్తి చేశాను. నేనెప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందనే మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాను. ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్రాల అంచనాలను నేను స్వయంగా అర్థం చేసుకున్నాను. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించడం సహా ప్రతి రాష్ట్రం తమ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశాను. దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయడం అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' లేదా 'వోకల్ ఫర్ లోకల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తమిళనాడుకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా



ఉంటుంది. విజయ్ ప్రభుత్వానికి కేంద్రం చేయూత అందిస్తోంది. దేశ తయారీరంగం అభివృద్ధిలో తమిళనాడు పాత్ర ఎంతో ఉంది. తయారీ రంగంలో తమిళనాడు మిగతా రాష్ట్రాల కంటే ముందుంది. తమిళనాడు అభివృద్ధిని చూసి కేంద్రం గర్విస్తోంది. పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది. రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. తమిళనాడుకు వచ్చే ప్రాజెక్టుల వల్ల వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది.

పార్టీలకు అతీతంగా తమిళనాడు నాయకత్వంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. సంవత్సరాలు గడిచినా, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన నిబద్ధత స్థిరంగా ఉందన్నారు. "ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరుణానిధి, జయలలితతో మాట్లాడే అవకాశాలు చాలాసార్లు నాకు లభించాయి. నేను ప్రధానమంత్రి అయిన తర్వాత జయలలిత, పన్నీర్‌సెల్వం, పళనిస్వామి, ఎం.కె. స్టాలిన్‌లతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. ప్రభుత్వాలు మారినప్పటికీ, తమిళనాడును అభివృద్ధి చేయాలనే, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలనే నా సంకల్పం మాత్రం అలాగే ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌తో కలిసి ఈ ప్రయాణాన్ని ముందుకు సాగిస్తున్నాం." అని అన్నారు.

"పట్టణీకరణ అనేది ఒక సవాలు కాదని, అది ఒక అవకాశమని నేను ఎప్పుడూ నమ్ముతాను. ఇందులో ప్రజా రవాణా కీలక పెద్ద పాత్ర పోషిస్తుంది. మెరుగైన రవాణా వ్యవస్థ కోసం కేవలం రోడ్లు వెడల్పు చేస్తే సరిపోదు. ఆధునిక నగరాలకు సమగ్రమైన మౌలిక సదుపాయాలు అవసరం. అందుకే గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా మెట్రో నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాం. 2014లో దేశంలోని 5 నగరాల్లో మాత్రమే మెట్రోలు నడిచేవి. ఈరోజు దేశవ్యాప్తంగా 25 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులో ఉన్నాయి."

**సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రధాని ప్రయాణం**

అంతకుముందు 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చెన్నై విమానాశ్రయంలో దిగిన ప్రధానికి గవర్నర్ అర్లేకర్, సీఎం విజయ్ ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వెలుపల ప్రధాని కాసేపు రోడ్‌షో నిర్వహించి కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం 4వేల 900 కోట్లతో నిర్మితమైన చెన్నై మెట్రో ఫేజ్-2లోని పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. స్వయంగా ఛా× చెల్లింపు చేసి టికెట్ తీసుకున్న మోదీ, పోరూర్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు.

**ఐఐటీ మద్రాస్‌లో బ్రెయిన్ సెంటర్ జాతికి అంకితం**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 3వేల 700 కోట్లతో చీఎ-744, చీఎ-83 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. పలు రైల్వే లైన్లు సహా పోర్టుల సామర్థ్యాలను పెంచే ప్రాజెక్టులు, అలాగే ఆధునికీకరించిన 5 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఐఐటీ మద్రాస్‌లో సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని, మనిషి మెదడుకు సంబంధించిన 3ఐ అట్లాస్ మిషన్‌ను, స్ట్రోక్ అట్లాస్‌ను ఆవిష్కరించారు. చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లోనూ ప్రధాని పాల్గొన్నారు.

# ఆ చట్టాన్ని సవరించాల్సిందే

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సంస్కరణలపై రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సులు చేసింది. కీలకమైన పోటీ పరీక్షలు జరిగే రోజుల్లో ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు లేదా బహిరంగ సభలకు జిల్లా యంత్రాంగాలు అనుమతులు ఇవ్వకూడదని తెలిపింది. దీనివల్ల పరీక్షలకు ముందుగానే సజావుగా ట్రాఫిక్, శాంతిభద్రతల ఏర్పాట్లు ఉండేలా చూడటంతో పాటు, బాహ్య అవాంతరాల వల్ల ఏ అభ్యర్థి కూడా ప్రభావితం కాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడింది. రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని విద్యా, మహిళా, శిశు, యువజన, క్రీడల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణలు, దాన్ని బలోపేతం చేయడం' అనే అంశంపై రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు నివేదికను సమర్పించింది. 'కీలకమైన పరీక్షల జరిగే రోజు బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీల వంటివి అభ్యర్థులకు ఇబ్బందులు కలిగిస్తాయి. దీంతో వారు ఎగ్జామ్‌కు లేట్ అయ్యి రిపోర్టింగ్ టైమ్‌కు పరీక్ష కేంద్రానికి వెళ్లలేకపోవచ్చు. అందుకే పరీక్షల రోజున ఎలాంటి ర్యాలీ, ఊరేగింపు లేదా ఇతర బహిరంగ సమావేశాలకు జిల్లా యంత్రాంగాలు అనుమతి ఇవ్వకూడదు. ఎగ్జామ్స్ నాడు ర్యాలీలు, ఊరేగింపులను నిషేధించే అధికారాన్ని జిల్లా యంత్రాంగాలకు ఇచ్చేందుకు వీలుగా 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్- 2024'ను సవరించాలి' అని ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది.

**'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'**

చిన్నపాటి ఆలస్యం వల్ల సంవత్సర కాలం పాటు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది. 'ఆలస్యంగా వచ్చే అభ్యర్థుల నుంచి డిక్లరేషన్ తీసుకొని



కేవలం మిగిలిన సమయానికి మాత్రమే పరీక్ష రాయనివ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థికి అదనపు సమయం ఇవ్వకూడదు. పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్లు సంతకాలు తీసుకోవడం, ఇతర తనిఖీ ప్రక్రియలు చేయడం వల్ల విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటుంది. అందుకే అభ్యర్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా పరీక్షా సమయం మధ్యలో కాకుండా ఎగ్జామ్‌కు ముందు లేదా తర్వాత ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం ప్రత్యేకంగా 15 నిమిషాల సమయాన్ని కేటాయించాలి' అని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులు చేసింది.

**మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్**

అయితే, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికపై కాంగ్రెస్ స్పందించింది. అహంకారం వీడి, విద్యా సంస్కరణలపై పార్లమెంట్ కమిటీ నివేదికను మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని సూచించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో అవకతవకలు, నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని ఆరోపించింది. 3నెలల క్రితం ఎన్‌టీఏ అంశం ఒక యువజన నిరసన ఉద్యమానికి దారితీసిందని, అయితే ఇప్పుడు జ్ఞానేశ్ కుమార్ వివాదం దానిని కప్పివేస్తోందని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. 'ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వివాదం వార్తల్లో ఆధిపత్యం చెలాయిస్తోంది. కానీ మూడు నెలల క్రితం ఎన్‌టీఏ వివాదం యువజన నిరసన ఉద్యమానికి నాంది పలికింది. ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సూచనలను మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. మోదీ ప్రభుత్వం తనకు ఉన్న కొద్ది సమయంలో అహంకారాన్ని వీడి, ఈ నివేదికను సీరియస్‌గా తీసుకుంటుందని ఆశిస్తున్నాం. మాకు తెలిసినంత వరకు ఎన్‌టీఏ నిర్వహించిన పరీక్షలలో 9 పేపర్ లీక్‌లు, అవకతవకలు జరిగాయి. అసలు ఏం తప్పు జరిగిందో అంగీకరించడానికి కూడా విద్యా మంత్రిత్వ శాఖ నిరాకరిస్తున్నప్పుడు పేపర్ లీకేజీపై నిష్పక్షపాత విచారణకు లేదా జవాబుదారీతనంపై ఇంకేం ఆశ ఉంటుంది?' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.

**ఎన్‌టీఏ వ్యాపార సంస్థగా మారిపోయింది**

ఎన్‌టీఏ 'సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్- 1860' కింద ఒక సొసైటీగా నమోదైందని జైరాం రమేశ్ చెప్పారు. ఇది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైన చట్టబద్ధమైన సంస్థ కాదన్నారు. అందువల్ల ఎన్‌టీఏ జవాబుదారీతనం, పార్లమెంటరీ పర్యవేక్షణ పరిమితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌టీఏ నిర్మాణం, రూపకల్పన పారదర్శకంగా లేవని ఆరోపించారు. పైగా ఇవి పేపర్ లీక్ మాఫియాకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కేవలం ఆర్థిక లాభాలు ఆర్జించే వ్యాపార సంస్థగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. నిధులను విద్యార్థులకు సాయం చేయడానికి, పరీక్షల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడానికి వినియోగించడానికి బదులుగా రూ. 590 కోట్ల మిగులు ఆదాయాన్ని వడ్డీ కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టిందని మండిపడ్డారు.

# ప్రభుత్వం భయపడుతోంది

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, "గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. "ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు" అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. "తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు" అని రంకా తెలిపారు. తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు. ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. "నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. "ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా?**

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ చేపట్టిన నిరసనలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీశాయి. ఈ నిరసనలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా దళాలను ఢిల్లీకి తరలించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆదివారం ఆరోపించింది. ఢిల్లీని ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారని తీవ్రంగా విమర్శించింది. నివారణ అరెస్టు తర్వాత కోర్టు నుంచి విడుదలైన సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. "ఒక్క వ్యక్తిని కాపాడేందుకు దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ఎందుకు కాపాడుతున్నారు? 2024 ఎన్నికలకు సంబంధించి లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన తీరుపై ఆయనకు ఏమైనా రహస్యాలు తెలుసా?" అని సౌరవ్ దాస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సీఈసీ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఈ నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "గత కొన్ని రోజులుగా ఢిల్లీ నగరాన్ని మొత్తం ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారు. నిరసనలను అడ్డుకునేందుకు నక్సల్ ప్రాంతాలు, బెంగాల్, కశ్మీర్ నుంచి ప్రత్యేక దళాలను, సరిహద్దుల నుంచి బీఎస్ఎఫ్ సిబ్బందిని విమానాల్లో తరలించారు. దాదాపు 30,000 నుంచి 40,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు" అని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సౌరవ్ దాస్ అన్నారు.

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్ల ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, దిల్లీ పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 'దిల్లీలో నిలిపివేసిన ఇంటర్నెట్ సేవలను వెంటనే పునరుద్ధరించాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా మెట్రో రైలు సేవలలను యథావిధిగా నడపాలి. లాయర్ల విధులకు అడ్డంకులు సృష్టించకూడదు. ఓ ఒక్క న్యాయవాదిని వృత్తిపరమైన బాధ్యతలు నిర్వర్తించకుండా అడ్డుకోవడానికి వీలు లేదని' సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాగే దిల్లీ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అనవసరమైన బారికేడ్లను వెంటనే తొలగించాలని స్పష్టం చేసింది. అంతేకాదు, 'అక్టోబర్? 10న ఏ ఆంక్షలు విధించారు ఎందుకు విధించారు అనే దానిపై వచ్చే వారం పూర్తి వివరాలతో వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయాలని' కేంద్రాన్ని ఆదేశించింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై, ఫారమ్ 6పై ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆజ్ఞలతో ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు మరికొన్ని విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్? వద్ద నిరసనలకు పిలుపునిచ్చాయి. దీనితో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముంబయి నుంచి దిల్లీ బయలుదేరిన అభిజీత్ దీప్కేతోపాటు, పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త..

## రైల్వేలో 3,548 ఉద్యోగాలకు నోటిఫికేషన్

భారతీయ రైల్వే నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (చీూజ - గ్రాడ్యుయేట్) కింద 3,548 ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రైల్వే కార్యకలాపాలు, పరిపాలనలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు గ్రాడ్యుయేట్లకు ఇది ఒక గొప్ప అవకాశమని ప్రకటనలో పేర్కొంది. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా మొత్తం నాలుగు కేటగిరీలలో పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో అత్యధికంగా 2,750 గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు ఉండగా, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు 371, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ పోస్టులు 300, చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టులు 127 ఉన్నాయి. కమర్షియల్, ట్రైన్ ఆపరేషన్స్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడవ కేంద్ర వేతన సంఘం (7ష్ట జూజ) సిఫార్సుల ప్రకారం వేతనాలు ఉంటాయి. చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టుకు పే లెవల్ 6 కింద రూ.35,400 ప్రారంభ మూల వేతనం లభిస్తుంది. మిగిలిన మూడు కేటగిరీల (గూడ్స్ ట్రైన్ మేనేజర్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్) పోస్టులకు పే లెవల్ 5 కింద రూ.29,200 ప్రారంభ మూల వేతనం ఉంటుంది. వీటికి అదనంగా ఇతర అలవెన్సులు కూడా వర్తిస్తాయి. అక్టోబర్ 8న ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ, నవంబర్ 6 రాత్రి 11:59 గంటలకు ముగుస్తుంది. పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 8 చివరి తేదీ కాగా, దరఖాస్తులో మార్పులు చేసుకునేందుకు నవంబర్ 9 నుంచి 18 వరకు అవకాశం కల్పించారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 2027 జనవరి 1 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం రిజర్వ్ కేటగిరీల అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి. రెండు దశల కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అయితే, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్ పోస్టులకు తప్పనిసరి అయిన కంప్యూటర్ బేస్డ్ టైపింగ్ స్కిల్ టెస్ట్‌ను ఈసారి మినహాయించినట్లు రైల్వే తెలిపింది. ఉద్యోగంలో చేరిన తర్వాత వారి టైపింగ్ నైపుణ్యాన్ని పరిశీలిస్తారని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఖాళీల పూర్తి వివరాలు, అర్హతలు, రిజర్వేషన్ల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ rrb.indianrailways.gov.in ను సందర్శించాలని రైల్వే శాఖ సూచించింది.

## దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఓట్ల చోరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించింది. మోదీ, షా కలిసి దేశంలో ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించింది. నిరసనకారులను అణచివేయడానికి దిల్లీలో ఏకంగా సుమారు 32,000 మంది పోలీసులను మోహరించారంటేనే, మోదీ ప్రభుత్వంలో ఎంతటి భయం దాగి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేసింది. ఆదివారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర ఆరోపణలు చేశారు.

**'ఈసీ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాశాం'**

ఈసీ నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాసినట్లు వివరించారు. సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ సహా ఇతర కీలక నేతలతో కలిసి సీజేఐను కలవనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగబద్ధమైన సంస్థ. స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలదు. అయినప్పటికీ, మిగిలిన ఇద్దరు కమిషనర్లను జ్ఞానేశ్? కుమార్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోనివ్వడం లేదు. అంతేకాదు, ఎన్నికల సంఘంలో జరుగుతున్న అవకతవకల గురించి మిగిలిన ఇద్దరు ఈసీ కమిషనర్లు బహిర్గతం చేశారు. కానీ, అందుకు సంబంధించి కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదంతా అధికార పార్టీకి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేందుకు ఆ సంస్థను దెబ్బతీస్తున్నారు." 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని మల్లిఖార్జున ఖర్గే తప్పుపట్టారు. ఈ చట్టం ద్వారా భారత రాష్ట్రపతికి గానీ, ప్రధాన న్యాయమూర్తికి గానీ, లేని వినూత్నమైన మినహాయింపులను, రక్షణలను కేవలం ఒక్క చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు మాత్రమే ఎందుకు కల్పించారని ప్రశ్నించారు. సీఈసీ చేసే తప్పులకు జీవితాంతం ఎలాంటి శిక్షలు లేకుండా మినహాయింపు ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర అని ఆరోపించారు. ఈవీఎంలు, ఓట్ల దొంగతనం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్ర అని అన్నారు.

# ఘనంగా దుర్గాభవాని అమ్మవారి ఆగమన శోభాయాత్ర.





## .చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఇందుర్తిలో కొలువుదీరన అమ్మవారు...

**చిగురుమామిడి అక్టోబర్ 11 (మీ వార్త విలేకరి):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రోజున అత్యంత వైభవంగా ప్రారంభం అయినవి ఇందులో భాగంగా శనివారం రోజు రాత్రి దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో అమ్మవారి ఆగమన శోభాయాత్ర నిర్వహించారు. గ్రామా కూడలి చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా దుర్గామాత మండపల వరకు డీజే సౌండ్స్ మహిళల కోలాటం డప్పు చప్పుల తో బాణసంచా పేలుస్తూ కోలాహలంగా సాగింది. భక్తుల భక్తిశ్రద్ధల మధ్య సాగిన ఈ యాత్ర గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.శోభాయాత్ర అనంతరం, అమ్మవార్ల మండపాలు లైటింగ్ స్వాగతం తోరణాలతో ముస్తాబు చేశారు ఇందుర్తి గ్రామంలోని ఆరు పాయింట్లలో ఏర్పాటు చేశారు చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో దుర్గాభవాని అమ్మవారు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కొలువుదీరయి. ఈ సందర్భంగా ఆయా మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఉదయం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామపంచాయతి చౌరస్తా వద్ద చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు 11 మంది సభ్యులు అమ్మభవాని మాలలతో పాటు కండువాలను ధరించారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామపంచాయతి చౌరస్తా వద్ద మహా అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమన్వయకర్త గా కోటం లక్ష్మణ రావు నియామకం..

**పోలవరం మీ వార్త అక్టోబర్ 11**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించేందుకు జనసేన చీఫ్ పార్టీ అధినాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ పార్లమెంట్ కో ఆర్డినేషన్ కమిటీలను నియమించారు. అందులో భాగంగా పోలవరం నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో అసెంబ్లీ సమన్వయకర్తగా పోలవరం నుండి కోటం లక్ష్మణ రావు ను పార్టీ అధిష్టానం నియమించారు.తన పై నమ్మకంతో అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించిన పార్టీ అధినాయకులుకి,సహకరించిన పోలవరం నియోజకవర్గ పార్టీ నాయకులకు, మండలం నాయకులకు కోటం లక్ష్మణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంత, ఆదివాసీ నైనా నన్ను నేను పార్టీ చేసిన సేవలను గుర్తించి కోసం పని చేస్తానని అసెంబ్లీ సమన్వయకర్త కోటం లక్ష్మణ రావు తెలిపారు



# అడవితల్లి బాట లక్ష్యం అదే

-మొదటిపేజీ తరువాయి
మార్కెట్ సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పీఎం-జన్మన్, పీఎంజీఎస్వై-4, ఉపాధి హామీ పథకాల సమన్వయంతో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించాం. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల, ఏలూరు జిల్లాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమం కింద 858 గిరిజన ఆవాసాలకు 1,662 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రూ.1,406 కోట్లతో పనులు చేపట్టాం. ఇదే స్ఫూర్తితో అడవితల్లి బాట 2.0 ద్వారా మరో 1,341 ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లతో మొత్తం 2,569 పనులను మంజూరు చేశాం.

2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లోని అనేక గిరిజన గ్రామాలను సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ఎంత దూరంగా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాం. అయితే, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం సాధారణ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. కొండల మధ్య కిలోమీటర్ల మేర మార్గాలను ఏర్పాటు చేయడంతోపాటు, భారీ బండరాళ్లను తొలగించాలి. అవసరమైన చోట రాక్ కట్టింగ్, కంట్రోల్ బ్లాస్టింగ్ చేపట్టాలి. కొండ వాలులను స్థిరపరిచి, రహదారికి పటిష్ఠమైన పునాది వేసిన తర్వాత గ్రావెల్, ఇతర పొరలను ఏర్పాటు చేసి బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది.

### 83 వేల మంది రైతులకు లబ్ధి

గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉద్యానవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధి హామీ, వీబీ-జీ రామ్ జీ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో 85 వేల ఎకరాల్లో ఉద్యానవనాలను అభివృద్ధి చేసి, సుమారు 83 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చాం. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడంతో పాటు, కాఫీ తోటలకు నీడనిచ్చే సిల్వర్ ఓక్ వంటి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాం. అలాగే, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు సుంకరమెట్ట కాఫీ తోటల్లో వుడెన్ బ్రిడ్జి, కానోపీ వాక్‌లను నిర్మించాం. మారేడుమిల్లిలో 11 హెక్టార్ల విస్తీర్ణంలో అరోమా కానోపీ వాక్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నాం. నల్లమలలో జంగిల్ సఫారీని అభివృద్ధి చేయడం ద్వారా చెంచు గిరిజన కుటుంబాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రకృతి




పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నాం.
మైదాన ప్రాంతాల్లో నివసించే బంజారా, యానాది, యెరుకుల గిరిజన ఆవాసాలకు కూడా రహదారి సౌకర్యం కల్పిస్తున్నాం. పల్లెపండుగ కార్యక్రమం కింద ఇప్పటికే 167 ఆవాసాలకు 111 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించాం. పల్లెపండుగ 3.0 ద్వారా మరో 84 ఆవాసాలకు 63.4 కిలోమీటర్ల రహదారుల నిర్మాణ పనులు చేపట్టాం. అలాగే, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో సీఎస్ఆర్ నిధులతో 25 అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ కింద రూ.406 కోట్లతో 3,776 సింగిల్ విలేజ్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తంగా పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సుమారు రూ.7,481 కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

### రహదారులు, మొబైల్ కనెక్టివిటీకి అనుమతులు

గిరిజన ప్రాంతాల్లో రహదారులు, మొబైల్ కనెక్టివిటీ, పర్యాటక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అటవీ శాఖ నుంచి 555 రహదారి పనులు, 136 సెల్ టవర్ల ఏర్పాటు, 48 ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు మంజూరు చేశాం. మిగిలిన అటవీ అనుమతులు కూడా త్వరితగతిన లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. అరకులోని డుంబ్రిగుడ, కురిడి గ్రామాలను సందర్శించినప్పుడు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారితో పాటు, తీవ్రమైన రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న గిరిజన గర్భిణుల ఇబ్బందులను గుర్తించాం. అత్యవసర సమయాల్లో వారికి సకాలంలో రక్తం అందించాలనే లక్ష్యంతో అరకు ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో ప్రత్యేక బ్లడ్ బ్యాంకును నిర్మిస్తున్నాం. వ్యవసాయ ఉత్పాదకతను పెంచి, రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కంపోనెంట్ కింద రూ.68 కోట్లతో చేపట్టిన కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నాం. రాష్ట్రంలోని 59 వాటర్‌షెడ్ ప్రాజెక్టుల పరిధిలో 34 వేల మందికి పైగా అర్హులైన రైతులకు 38 రకాల, 3 లక్షలకు పైగా వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయనున్నాం. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నాం.

### స్థానిక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

వేములకొండ, రాకోట, సువర్లవాడ, దారగూడెం, దబ్బబయలస, తిరుగతిరళ్ళు, కాకవాడ, చకలవీధి, వెట్టిచెలకలు, సోకులగూడెం గ్రామాల ప్రజలతో నిర్వహించిన మాటామంతీ కార్యక్రమంలో స్థానికులు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలు, అవసరాలను నా దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ మంజూరు చేస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశిస్తున్నాను. గిరిజనుల హక్కులను గౌరవిస్తూ, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, అడవులను కాపాడే

## విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

-మొదటిపేజీ తరువాయి
ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 13 నుంచి 31 వరకు పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'జాతీయ సరస్ మేళా-2026' దేశానికే ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ మేళాకు, దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందులో 208 స్టాళ్లు ఏపీకి చెందినవని అధికారులు వివరించారు. మన రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఈ మేళా గొప్ప వేదిక కావాలని సీఎం అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0'ను కూడా ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ వరుస కార్యక్రమాల వల్ల భక్తులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

-మొదటిపేజీ తరువాయి
విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు. దసరా నవరాత్రులు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపురసుందరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజు తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకార పూజలు నిర్వహించారు. భక్తులను ఉదయం 8 గంటల నుంచి దర్శనాలకు అనుమతించారు. రాత్రి 11 గంటల వరకూ దర్శనాలు కొనసాగుతాయి.
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పశ్చిమగోదావరి జిల్లాలో వేర్వేరు చోట్ల వైభంగా మొదలయ్యాయి. తణుకు మండలం మండపాకలో ఎల్లారమ్మ ఆలయంలో కలశ స్థాపనతో ప్రారంభమైన ఉత్సవాలు పది రోజులపాటు జరగనున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. శరన్నవరాత్రుల మొదటి రోజు అమ్మవారు ముగ్ధ మనోహరమైన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తణుకులోని కనకదుర్గ అమ్మవారి రజిత కవచాలంకృత అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.

### శ్రీశైలంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

శరన్నవరాత్రులలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా ఉండ్రాజవరం మండలం పాలంగిలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా ఉత్సవాల ప్రారంభం రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమపూజలు నిర్వహిస్తున్నారు. అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైలం మహా క్షేత్రం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు శ్రీ భ్రమరాంబ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.
అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోనూ శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాలు ముస్తాబు అయ్యాయి. పి. గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట. అయినవిల్లి, పి,గన్నవరం మామిడి కుదురు మండలాల్లో అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలోని కోటదుర్గమ్మ దేవస్థానంలో నేడు అమ్మవారు నిజరూప దర్శనంలో దర్శనం ఇచ్చారు. దసరా నేపథ్యంలో పట్టణంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

### 1108 కలశాలతో నగరోత్సవం

బాపట్ల జిల్లా చీరాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చీరాల సంతబజార్ లో కొలువై ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. 1108 కలశాలతో నగరోత్సవం నిర్వహించారు. పసుపు, కుంకుమలతో మహిళలు శాస్త్రోక్తంగా జలాభిషేకం చేశారు. అనంతరం కనకధారా పారాయణం చేశారు. అమ్మవారికి చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత శరన్నవరాత్రులు పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో కలశాలతో భవాని భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. డప్పులు మేళాలతో నృత్యాలు చేస్తూ కలశాల వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక దుర్గాలమ్మ చెట్టు అమ్మవారి ఆలయ వద్ద మహిళా భక్తులు ఆలయ ప్రదర్శన చేశారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన రహదారిపై విద్యుత్ కాంతులతో వెదజల్లుతున్న అమ్మవారి చిత్రపటం ఏర్పాటు చేశారు. నేటి నుంచి పది రోజులపాటు అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ఉత్తరాంధ్రలో వైసీపీ గ్రాఫ్ ఏమౌతోంది

**విశాఖపట్టణం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన కోటగా నిలిచిన ఉత్తరాంధ్ర లో ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. 2024 ఎన్నికల ఓటమి



తర్వాత కుదురుకుంటుందని భావించినప్పటికీ, కీలక నేతల వరుస రాజీనామాలు, సస్పెన్షన్లతో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. విజయనగరం జిల్లాలో పార్టీకి వెన్నెముకగా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్సార్సీపీకి రాజీనామా చేయడంతో బొత్స సత్యనారాయణ ప్రాబల్యంపైనే పెద్ద ప్రశ్నమార్క్ పడింది. దానికి తోడు బద్దుకొండ అప్పలనాయుడు సస్పెన్షన్, సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే దువ్వాడ శ్రీను పార్టీకి దూరం కావడంలాంటి కారణాలతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పార్టీ కొంత చేటు తెచ్చింది. ఇక .విశాఖపట్నం రాజకీయాలను పరిశీలిస్తే, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ సహా పలువురు కీలక నేతలు వైఎస్సార్సీపీకి వీడ్కోలు పలికారు. మిగిలిన కొద్దిమంది సీనియర్ నాయకులు సైతం వైఎస్సార్సీపీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. పార్టీ వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటమే కాకుండా, నూతనంగా పార్టీలో చేరేందుకు ఏ ఒక్క ద్వితీయ శ్రేణి నాయకుడు కూడా ఉత్సాహం చూపడంలేదు. అధిష్టానం ఎంత ఒత్తిడి తెచ్చినా క్షేత్రస్థాయిలో కేడర్ను సమాయత్తం చేసే నాయకులు కరువయ్యారు. శ్రీకాకుళం నుంచి విజయనగరం వరకు పార్టీని నడిపించాల్సిన సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రభావం కూడా ఇప్పుడు నామమాత్రంగానే మారిపోయింది. తన స్వంత మేనల్లుడైన మజ్జి శ్రీనివాసరావును కూడా పార్టీలో నిలుపుకోలేకపోయారనే విమర్శలు వైఎస్సార్సీపీ వర్గాల నుంచే వస్తున్నాయి. రీజినల్ కోఆర్డినేటర్లు, ఇన్చార్జులు వచ్చి సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, అవి కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్నాయి.
ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత ప్రజల్లో ఉన్న ఆ వ్యతిరేకతను అధిగమించేందుకు వైఎస్సార్సీపీ రీ-బిల్డింగ్ ప్లాన్స్ ఏవీ ఉత్తరాంధ్రలో పనిచేయడం లేదు. ఓటమి నిరాశ నుంచి బయటపడకముందే వరుస వికెట్లు పడిపోతుండటంతో పార్టీ క్యాడర్ అయోమయంలో వుంది. సరైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహం, క్షేత్రస్థాయి పోరాటాలు లేకపోతే.. ఒకప్పుడు తన సొంత కోటగా భావించిన ఉత్తరాంధ్రలోనే వైఎస్సార్సీపీ ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు

**గుడివాడ అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)**
ది.11.10.2026.
కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ది.11.10.2026 నుండి 20.10.2026 వరకు అత్యంత వైభవముగా జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములలో ది.11.10.2026 తేదీ ఉదయం గం.9.26 ని.లకు చిత్తా నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశము నందు గుడివాడ శాసన సభ్యులు గౌ××శ్రీ వెనిగండ్ల రాము చే కలశ స్థాపన కార్యక్రమము మరియు వారిచే దసరా సందర్భముగా శ్రీ అమ్మవారికి నూతన పట్టు వస్త్రములు సమర్పణ మరియు ఉదయం 11.09 ని××లకు శ్రీ కొండలమ్మ అమ్మవారి కాలక్షేప మండపం ప్రారంభోత్సవము జరిగినది.
ది.11.10.2026 వ తేది ఆదివారం శుద్ధ పాడ్యమి శ్రీ కొండలమ్మ అమ్మవారికి అలంకారము శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి ఉదయం గం×× 8-45 ని××లకు గణపతిపూజ, పుణ్యహవాచన అనంతరం ఉదయం గం×× 9-26 ని××లకు కలశ స్థాపన ఆవాహనము, పీఠార్చన, దీక్షాధారణ, సహస్ర నామార్చన, అగ్ని ప్రతిష్టాపన, సమస్త కార్యజయమునకు, నవగ్రహ దోష పరిహారమునకు, శ్రీ లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ హవనములు మరియు శ్రీ అమ్మవారి మూలమంత్ర హవనములు అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగును. శ్రీ గజ్జల గంగరాజు క్లాత్ మర్చంట్, మచిలీపట్నం వారు శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ చేకూరి జగన్ మోహనరావు, గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బూరగడ్డ శ్రీకాంత్,, మండల అద్యక్షుడు శ్రీ పోలవరపు వెంకట్రావు , టిడిపి నాయకులు శ్రీ కొడాలి రామరాజు , శ్రీ వెనిగళ్ళ నాగేశ్వరరావు, శ్రీ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరి , టిడిపి ఇతర కూటమి నాయకులు పాల్గొనారు. ఈరోజు మధ్యాహ్నం గం×× 1-00 లకు శ్రీ శివసాయిరాం ఆర్కెస్ట్రా గానలహరి, గుడ్లవల్లేరు వారిచే ఆర్కెస్ట్రా భజన, మ.3 గంటలకు శ్రీ వేణుగోపాల భక్త సమాజం, వడ్లమన్నాడు



వారిచే భజన కార్యక్రమం అనంతరం సాయంత్రం గం×× 5.30 ని××లకు నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచహారతులు మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినది. రాత్రి 7.30 ని××లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ నృత్యనికేతన్, మచిలీపట్నం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 8.30 ని××లకు శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం నుండి రాముడు సీను ప్రదర్శన, రాత్రి 10.00 ని××లకు జై శ్రీ ఆదర్శ కళానాటక మండలి రెడ్డిపాలెం వారిచే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి జీవిత చరిత్ర వంటి సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. దేవస్థాన చైర్మన్, శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన రావు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి తూము రాజ్యలక్ష్మి, శ్రీమతి గుడ్లవల్లేటి వాణి, శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్, శ్రీ వడ్లమూడి రవీంద్రబాబు శ్రీ మన్నెం వీర నాగేంద్రరావు, శ్రీ ముంగం ఆంజనేయులు, శ్రీమతి నూతలపాటి లక్ష్మీ పావని, శ్రీమతి పెద్దిబోయిన శ్యామల దేవి, శ్రీమతి ఉస్తేల కోటేశ్వరమ్మ శ్రీ పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థానకార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు మరియు దేవస్థాన ముఖ్య అర్చక శ్రీ ఆర్.ఎస్.సి.ఎస్.సంతోష్ శర్మ పాల్గొనారు, అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# పెడన నియోజకవర్గ జనసేన సమన్వయకర్తగా

## లింగం నాగేశ్వరరావు నియామకం.!

**పెడన అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)**జన సైనికులు, అభిమానుల హర్షాతిరేకం.. జనసేనాని పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతల పర్వం..!ఆంధ్ర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించి పార్లమెంట్ కోఆర్డినేషన్ కమిటీ వారికి అందించేందుకు నియమించిన అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తల జాబితాలో లింగం నాగేశ్వరరావు చోటు దక్కించుకున్నారు.ఈ మేరకు నేటి మధ్యాహ్నం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా సీనియర్ జనసేన నాయకులు లింగం నాగేశ్వరరావు గారితో పాటు మరో ఇద్దరిని , వారికి సమాచారాన్ని అందించేందుకు నిర్వాహక్ దళ్ కమిటీలో నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి 32 మంది, సపోర్ట్ టీం గా మరొక 5 మందికి అవకాశం కల్పించారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా అందరితో సఖ్యతగా వ్యవహరిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎందరికో అండగా నిలిచిన మానవతావాది ఐన లింగం నాగేశ్వరరావు ను సమన్వయకర్తగా నియమించడం పట్ల ఆయన అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం 2014 వ సంవత్సరం నుండి ఎన్నో వ్యయప్రయాసలు ఓర్చి జనసేన పార్టీ బలోపేతం కోసం



ఎంతో కష్టపడి నిబద్ధత తో పనిచేసిన లింగం నాగేశ్వరరావు వంటి అంకితభావం కలిగిన వ్యక్తికి సముచిత గౌరవాన్ని ఇచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తగిన విధంగా గౌరవించారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తనను సమన్వయకర్తగా నియమించారన్న సమాచారం అందుకున్న లింగం నాగేశ్వరరావు స్పందిస్తూ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.అదేవిధంగా తనతోపాటు సమన్వయకర్తగా నియమించబడిన తన మిత్రుడు అంకెం లక్ష్మి శ్రీనివాస్ మరియు విక్కుర్తి శ్రీనివాస్ బాబుతో పాటు నిర్వాహక్ దళ్ సభ్యులుగా నియమితులైన 32 మందికి మరియు సపోర్ట్ టీం సభ్యులైన 5 మందికి అభినందనలు తెలియజేసి తామందరం సమిష్టిగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలను, ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తూ జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని స్పష్టం చేశారు. ఇకపోతే ఎన్నో ఏళ్లుగా నిస్వార్థంగా పార్టీకి సేవలందిస్తున్న లింగం నాగేశ్వరావు వంటి వ్యక్తిని సమన్వయకర్తగా నియమించడం పట్ల జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ జై జనసేన జై పవన్ కళ్యాణ్ జై లింగం నాగేశ్వరరావు అంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించడం గమనార్హం.

# మార్కండేయ ఓంకార విశ్వేశ్వర స్వామి మరియు అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ప్రారంభమైన సర్వ మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమం..





## ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు గారు..

**ఏలూరు, అక్టోబర్ 11:-** ఏలూరు నియోజకవర్గం దక్షిణపు వీధిలో వేంచేసియున్న శ్రీ హైమావతి సమేత శ్రీ మార్కండేయ ఓంకార విశ్వేశ్వర స్వామి మరియు శ్రీ అయ్యప్ప స్వామి వార్ల దేవస్థానంలో సర్వమాలధారణ స్వాములకు 23 వ వార్షికోత్సవం భిక్ష కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారు హాజరయ్యారు. తొలుత అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, మహా నైవేద్యం సమర్పించిన అనంతరం ఆయన చేతుల మీదుగా సర్వ మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరులోనే పురాతనమైన దేవాలయం మార్కండేయ స్వామి దేవాలయం. ఈ ఆలయంలో నిత్యం లక్షలాది సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ చేస్తుంటారు. ఈ ఏడాది సర్వ మాలధారణ స్వాములకు ఈరోజు నుండి భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భిక్ష కార్యక్రమం 51 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సర్వ మాలధారణ స్వాములు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆ అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అగ్గాల గాయత్రి సుబ్రహ్మణ్యం, కార్యనిర్వహణాధికారి పెన్మెత్స వెంకట కృష్ణంరాజు, ఆలయ కమిటీ సభ్యులు గొన్నబత్తుల ఆనంద్, వెంకట శివ, చిత్తా బత్తుల దేవి, కూని శెట్టి రాజా రామ్మోహన్ రాయ్, బుద్దిరాజా బాలాజీ, గొన్నబత్తుల హరికృష్ణ, మానేపల్లి సత్యనాగ రామలక్ష్మి, మునగాడ లక్ష్మి, పోలిమెట్ల కనకమహాలక్ష్మి, తడికమళ్ళ ప్రసాద్ గురుస్వామి, తలారి రాము గురుస్వామి, దాడి అప్పారావు గురుస్వామి, జగపతి మనోహర్ గురుస్వామి, ఏలూరు అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ సభ్యులు, మాజీ కార్పోరేటర్ కర్రి శ్రీనివాసరావు, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, కూనిశెట్టి మురళీకృష్ణ, బోండా రాము నాయుడు, నూకల సాయి ప్రసాద్, దోసపర్తి రాజు, గల్లా రామకృష్ణ, పందు నాయుడు మరియు భారీ సంఖ్యలో సర్వ మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు. ఈ భిక్ష కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి..

# యర్రగొండపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టీడీపీ ఇన్‌చార్జ్ "గూడూరి ఎరిక్షన్ బాబు"



**యర్రగొండపాలెం : అక్టోబర్ 12(మీ వార్త విలేఖరీ)** పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని దిలారు మరియు వస్తాదు వీధుల్లో "వీబీజీ రామ్‌జీ" రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ, సైడ్ కాలువల నిర్మాణ పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

# స్వర్గీయ వలవల శేష స్వర్ణకుమారి నాలుగో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం



**పోలవరం మీ వార్త అక్టోబర్ 11 పోలవరం**
స్వర్గీయ వలవల శేష స్వర్ణకుమారి నాలుగో వర్ధంతి సందర్భంగా పోలవరంలోని గోదావరి నిలయం వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన సమారాధన నిర్వహించారు. ఆమె జ్ఞాపకార్థం భర్త వలవల సత్యనారాయణ, కుమార్తె ఉమాభారతి, అల్లుడు మణికంఠ రాఘవేంద్ర ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. స్వర్గీయ వలవల శేష స్వర్ణకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, దాతలకు ఆశ్రమం తరపున నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కానూరు సత్యనగర్ కాలనీలో దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న

## గోపు సత్యనారాయణ దంపతులు



**మచిలీపట్నం అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)** కానూరు: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఈరోజు మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ పరిధిలోని సత్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గమ్మ అమ్మవారి మండపాన్ని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ గారు తన ధర్మపత్ని సమేతంగా సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ప్రార్థించారు. దసరా నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తున్న భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోపు ప్రతాప్ నరేష్ కుమార్, గోపు నాగ మహేష్ బాబు, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, చిటికినేటి అయ్యప్ప, ఇవన వెంకన్న, ఇవన చిన్న తదితరులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# వీరంపాలెంలో దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారిని శైలపుత్రిగా అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు.కర్రీ రామకృష్ణారెడ్డి దంపతులు కలశ స్థాపన చేయగా, చండీ హోమం, శ్రీ చక్రార్చన, 11 సార్లు లలితా సహస్రనామ పారాయణం జరిగాయి. చక్కా సత్యనారాయణ, సాయిరాం ఫుడ్స్ పెద్దిరాజు దంపతులు హోమంలో పాల్గొన్నారు. పీఠం నిర్వాహకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి ప్రజా శాంతి, సుభిక్షం కోసం నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# చింత చెట్టు చెంతన గిరిపుత్రుల చింతలు తీర్చిన ఉప ముఖ్యమంత్రి






**అడిగిన వెంటనే గిరిజనులకు అభివృద్ధి వరాలు.**
**'మాటా-మంతి'లో వచ్చిన సమస్యలకు తక్షణ పరిష్కారాలు..**
**సుమారు రూ. 5 కోట్లతో పాఠశాలలు, ఆసుపత్రులు తదితర అభివృద్ధి పనులకు మంజూరు..**

**రంపచోడవరం,అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి):** రంపచోడవరం మండలం కాకవాడ--వేములకొండ అడవి తల్లి బాట రహదారికి శంకుస్థాపన అనంతరం గిరిజనులతో పవన్ కళ్యాణ్ మాటా-మంతి అడవి బిడ్డల కష్టాలు తెలుసుకునేందుకు అరణ్యం మధ్యలోని గిరిశిఖర గ్రామానికి వెళ్లారు.సుమారు 350 మంది జనాభా కలిగిన రాకోట గ్రామాన్ని సందర్శించి,గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చింత చెట్టు కింద కూర్చుని వారితో మమేకమయ్యారు. గిరిజనులు ప్రస్తావించిన సమస్యలపై తక్షణమే స్పందించి, పరిష్కారాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. 'అడవితల్లిబాట 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఆదివారం పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గం, వేములకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని రాకోట గిరిశిఖర గ్రామానికి చేరుకున్నారు. అదే పంచాయతీ పరిధిలోని కాకవాడ, రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను కలిపేలా రూ. 2.29 కోట్ల వ్యయంతో 3.4 కిలోమీటర్ల మేర నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం రాకోట గ్రామంలో చింతచెట్టు కింద ఉన్న రచ్చబండ వద్ద గిరిపుత్రులతో 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పాఠశాల, ఆరోగ్య కేంద్రం, ఆలయ అభివృద్ధికి నిధులు**

రాకోట గ్రామ సందర్శన సందర్భంగా అక్కడి ఎంపీపీ పాఠశాల శిథిలావస్థలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి దాని పునరుద్ధరణకు రూ. 20 లక్షలు మంజూరు చేశారు. గ్రామస్థుల కోరిక మేరకు విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు చేశారు.రాకోట గ్రామస్థుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేకుల షెడ్డులో కొనసాగుతున్న ఆలయ పరిస్థితిని గమనించిన ఆయన, దేవాదాయ శాఖ సహకారంతో భజన మందిరంగా అభివృద్ధి చేసేందుకు మరో రూ. 20 లక్షలు కేటాయించారు.

**గిరిజన గ్రామాల సమస్యలకు తక్షణ పరిష్కారాలు**

'మాటా-మంతి' కార్యక్రమంలో రాకోట పరిసర ప్రాంతాలైన వేములకొండ, సువర్లవాడ, డబ్బావలస, తిరుగటిరాళ్లు, కాకవాడ, చిలకవీధి, వెట్టిచెలకలు, సోకులగూడెం తదితర గ్రామాల ప్రజలు తమ సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు.వాటిపై ఆయన తక్షణమే స్పందించారు. ప్రతి గ్రామానికి అంగన్‌వాడీ కేంద్రంతో కూడిన మండల పరిషత్ పాఠశాల, విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ అభివృద్ధి పనుల కోసం వివిధ పథకాల ద్వారా దాదాపు రూ. 5 కోట్లు కేటాయించారు. గిరిజనులు తమ సమస్యలను స్వయంగా ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడంతో గిరిపుత్రుల్లో భరోసా నింపారు.

**రహదారి పొడవునా పూలు పరిచి ఘన స్వాగతం పలికిన గిరిజనులు**

'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తమ గ్రామానికి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాకోట గ్రామ గిరిజన మహిళలు ఘనస్వాగతం పలికారు.గిరిజన సంప్రదాయాలను అనుసరిస్తూ స్థానికంగా లభించే పూలతో తయారు చేసిన బొకేలను అందజేశారు.జలహారతులు పట్టి,పూల వర్షం కురిపిస్తూ తమ గ్రామంలోకి ఆహ్వానించారు.

**మండల పరిషత్ పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి**

రాకోట గ్రామానికి చేరుకున్న వెంటనే పక్కనే ఉన్న ఎంపీపీ పాఠశాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. చిన్నారులను పలకరించి, పాఠశాల భవనాలతో పాటు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని సందర్శించారు. పాఠశాల భవనం మరమ్మతుల కోసం రూ. 20 లక్షలు కేటాయించారు. విద్యార్థులకు తినుబండారాలు అందించారు.

**వెదురు ఉత్పత్తుల విలువ పెంపునకు సహకారం**

అనంతరం రాకోట గ్రామంలో వెదురు బొంగులతో గృహోపకరణాలు తయారు చేస్తున్న కొమ్మిరెడ్డి కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెర్ప్ ఆధ్వర్యంలో వెదురు ఉత్పత్తుల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. వెదురు ఉత్పత్తులకు మరింత విలువ జోడించి, గిరిజన కుటుంబాలకు మెరుగైన ఆదాయం లభించేలా ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

**వ్యవసాయదారులకు పనిముట్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం**

కాకవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముందు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 పథకం కింద వాటర్‌షెడ్ అభివృద్ధి పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 68 కోట్ల వ్యయంతో 34 వేల మంది అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే కార్యక్రమంలో భాగంగా స్థానిక గిరిజన రైతులకు పరికరాలను పంపిణీ చేశారు.

# అడవి తల్లి బాట 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి..





**రంపచోడవరం, అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి):** డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యంగా అడవి తల్లి బాట 1.0 విజయం ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆదివారం రంపచోడవరం మండల పరిధిలోని కాకవాడ,రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను అనుసంధానిస్తూ నిర్మించనున్న 3.4 కిలోమీటర్ల బీటీ రహదారికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు.నాలుగు గిరిజన ఆవాసాలను అనుసంధానించనున్న ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సుమారు 1,400 మందికి మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. రూ. 2.29 కోట్ల అంచనా వ్యయంతో ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించనున్నారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసన సభ్యులు శిరీష,పంతం నానాజీ, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కొత్తమాసు దినేష్ కుమార్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇ.ఎన్.సి.బాలు నాయక్,జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్,సబ్ కలెక్టర్ లు పృథ్వీ రాజ్ కుమార్,నరేంద్ర పఢల్ తదితరులు పాల్గొన్నారు

# బాలా త్రిపుర సుందరిగా మరిడమ్మ అమ్మవారు

**పెద్దాపురం అక్టోబర్ 11న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** పెద్దాపురం గ్రామ దేవత శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమాయ్యాయి. ఆలయ కార్య నిర్వాహనాధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ పూజలు, కలసస్థాపన పూజలు ఆలయ పండితులు చేపట్టారు. అలాగే మరిడమ్మ అమ్మ వారిని తొలి రోజు బాలా త్రిపుర సుందరి మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ పూజల్లో భక్తులు, ఆలయ ధర్మకర్తలు చింతపల్లి శ్రీహర్ష పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక అలంకారణలతో పాటు విశేష పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ అధికారి విజయలక్ష్మి తెలిపారు. ఈ పూజల్లో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 'పల్లె పండుగ 3.0' లో భాగంగా వి బి జి రామ్ జీ పథకం ద్వారా రూ.7లక్షలతో నిర్మించిన సీ సీ రోడ్డుకు శంకుస్థాపన

పెదన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్




**కృత్తివెన్ను అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)** పెదన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం మునిపెడ దళితవాడలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా రూ.7 లక్షలతో నిర్మించునున్న సీ సీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన పెదన శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ,సిసి రోడ్డు శంకుస్థాపన అనంతరం నూతనంగా నిర్మించిన విద్యుత్ లైట్లను ప్రారంభించారు.పెదన నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి పనిని శరవేగంతో ముందుకు తీసుకెళుతున్న పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేసిన మునిపెడ దళితవాడ గ్రామస్తులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా 'పల్లె పండుగ 3.0' ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చాట్రాతి భవాని శేఖర్..



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** మండల కేంద్రంలో, కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ జగదంబ అమ్మవారి ఆలయం వద్ద దసరా ఉత్సవాలు లో భాగంగా దేవి శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు . శ్రీశ్రీ జగదాంబ అమ్మవారు బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు, ఆదివారం అమ్మవారికి శ్రీ జగదాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చాట్రాతి భవాని శేఖర్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు, తమ కుల దైవంగా భావించే అమ్మవారికి గజమాల అలంకరించి సారే చీర అమ్మవారికి సమర్పించారు, ఈ సందర్భంగా చాట్రాతి భవాని శేఖర్ మాట్లాడుతూ, శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి కరుణ కటాక్షాలు గ్రామం పై సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండేటట్లు అమ్మవారి చల్లని చూపు గ్రామంలోని ప్రతి కుటుంబం పై ఉండేటట్లు చూడాలని జగదాంబ అమ్మవారి కి పూజలు చేసినట్లు ఆయన తెలిపారు..

# కరటం రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన... జనసేన నాయకులు



**పోలవరం మీ వార్త అక్టోబర్ 11** పోలవరం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించి పార్లమెంట్ కో ఆర్డినేషన్ కమిటీకి అందించేందుకు పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఏజెన్సీ టైగర్, మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా రాంబాబుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో క్షేత్రస్థాయి సమాచారం సేకరణ, పార్టీ సమన్వయానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. కరాటం సాయి కు కమిటీలో స్థానం లభించిన సందర్భంగా పోలవరం మండల జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమన్వయకర్తగా నిర్మించబడిన తాత కాపుకి శుభాకాంక్షలు తెల్పుతున్న కూటమి నాయకులు



**మామిడికుదురు అక్టోబర్ 11( మీ వార్త విలేఖరి రవి)** పి గన్నవరం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కర్తలుగా నియమితులైన పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య మాజీ అధ్యక్షులు అడబాల తాతకాపు గారిని వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆదుర్రు గ్రామ సర్పంచ్ బల్ల శ్రీను గారు, మామిడి కుదురు మండల జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పినిశెట్టి శేఖర్, కండెల్లి వెంకటేశ్వరరావు, మద్దాల రంగా ప్రసాద్, అడబాల చిన్ని మరియు జనసేన నాయకులు అడబాల శ్రీను, అడబాల గోవిందరాజు, మరియు పెద్దలు అభినందనలు తెలియజేశారు

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రహదారుల అనుసంధానం అత్యంత కీలకం.






**అడవి తల్లి బాట 1.0తో 104 గ్రామాలకు రహదారి సౌకర్యం**

**అడవి తల్లి బాట 2.0 కింద మరో రూ.125 కోట్లతో 53 ఆవాసాలకు అనుసంధానం**

**జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్..**

**రంపచోడవరం,అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి):** పోలవరం జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రహదారుల అనుసంధానం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఆదివారం కాకవాడ గ్రామంలో నిర్వహించిన 'అడవి తల్లి బాట 2.0' ప్రారంభోత్సవ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను సమీక్షిస్తూ, ఈ ప్రాంతానికి విచ్చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

ఒక రహదారిని నిర్మించడం అంటే కేవలం రాకపోకలకు సౌకర్యం కల్పించడం మాత్రమే కాదని, అది ప్రజల భవిష్యత్తును మార్చే కీలకమైన అభివృద్ధి చర్య అని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణులను అత్యవసర సమయంలో ఆసుపత్రులకు తరలించాలన్నా, చిన్నారులు పాఠశాలలకు వెళ్లాలన్నా, గిరిజనులకు వైద్య, విద్యా సేవలు అందించాలన్నా రహదారి సౌకర్యం ఎంతో అవసరమన్నారు. రహదారి అనుసంధానం లేకపోవడం వల్ల మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 'అడవి తల్లి బాట 1.0' కార్యక్రమం ద్వారా సుమారు రూ.150 కోట్ల వ్యయంతో పోలవరం జిల్లాలో తొలి దశలో 104 గ్రామాలకు రహదారి అనుసంధానం కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు. తాజాగా ప్రారంభిస్తున్న 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమం ద్వారా మరో రూ.125 కోట్ల వ్యయంతో 53 ఆవాసాలకు కొత్తగా రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో రవాణా సదుపాయాలు మెరుగుపడటంతో పాటు వైద్య సేవలు, విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పోలవరం జిల్లా యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మారుమూల ఆవాసాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించే ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సభ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

# ప్రమాదకరంగా నేదునూరు పెద్ద చెరువు-

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి**

**పంచాయతీకి అప్పగించినా అభివృద్ధి శూన్యం -- అధికారుల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం**



**అయినవిల్లి, అక్టోబర్ 11 ( మీ వార్త ప్రతినిధి)** మండల పరిధిలోని నేదునూరు గ్రామ నడిబొడ్డున ఉన్న సుమారు 12 ఎకరాల విస్తీర్ణం కలిగిన గ్రామ చెరువు అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు అభివృద్ధికి సంబంధించి మే నెలలోనే ఆదేశాలు వెలువడినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పంచాయతీ కార్యదర్శి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దశాబ్దాలుగా గ్రామానికి ఉపయోగకరంగా ఉన్న ఈ చెరువును సుమారు 15 ఏళ్ల క్రితం తాగునీటి నిల్వ ట్యాంకుగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనతో గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా గ్రామీణ నీటి సరఫరా శాఖ (అర్ డబ్ల్యు ఎస్ )కు అప్పగించారు. అయితే ఇన్నేళ్లుగా సంబంధిత శాఖ చెరువు అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో మురుగునీరు చేరి, పూడికతో నిండిపోయి, దోమలు, కీటకాలు, విషసర్పాలకు నిలయంగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది తల్లాప్రగడ శ్రీరామచంద్ర మూర్తి, మాజీ సర్పంచ్ కామన కృష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ తరపట్ల ప్రకాశం, సామాజిక కార్యకర్త పాలగుమ్మి వెంకట కృష్ణతో పాటు పలువురు గ్రామ పెద్దలు అనేకసార్లు సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. నిరుపయోగంగా మారిన చెరువును తిరిగి గ్రామపంచాయతీకి అప్పగించి, పూడిక తొలగింపు, శుభ్రత, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో 2026 మే 18వ తేదీన నేదునూరు గ్రామ చెరువుకు సంబంధించిన అంశంపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు లిఖితపూర్వకంగా స్పందించారు. చెరువును పంచాయతీకి తిరిగి అప్పగించే విషయంపై అధికారిక ప్రక్రియ జరిగినట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ, చెరువు అప్పగింతకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలియకుండా ఉంచడం, అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు చెరువు అభివృద్ధి గురించి ప్రశ్నించినప్పుడు, అధికార పార్టీలకు చెందిన కొందరు నాయకులు ఇప్పటికీ చెరువు =ఔా శాఖ ఆధీనంలోనే ఉందని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు అప్పగింతకు సంబంధించిన వాస్తవాలను అధికారులు బహిర్గతం చేసి, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల సచివాలయం పక్కనే ఉన్న ఈ చెరువులో ఒక పేద వ్యక్తి మృతి చెందడం గ్రామంలో తీవ్ర ఆందోళనకు దారితీసింది. చెరువు ప్రమాదకర స్థితిలో ఉండటంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా ఏర్పాట్లు ఉన్న నేపథ్యంలో, నిరుపయోగంగా ఉన్న చెరువును అభివృద్ధి చేయకుండా వదిలేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని వారు అభిప్రాయపడుతున్నారు. చెరువును శుభ్రం చేసి, పూడిక తొలగించి, మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేసి, ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి

గ్రామ చెరువు విషయంలో జరిగిన అధికారిక ఉత్తర్వులు, అప్పగింత ప్రక్రియ, ప్రస్తుత బాధ్యతలపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సహా సంబంధిత అధికారుల బాధ్యతలను నిర్ధారించి, నిర్లక్ష్యం ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన చెరువును ఇకనైనా పట్టించుకుని తక్షణమే శుభ్రత, పూడిక తొలగింపు, రక్షణ, అభివృద్ధి పనులు చేపట్టాలని నేదునూరు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రూ. 20 కోట్లతో అమలాపురం రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

**గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలు చేయలేని చారిత్రాత్మక అభివృద్ధిని చేసి చూపిస్తున్నాం**



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి అక్టోబర్, 11** అమలాపురం పట్టణ రూపురేఖలను శాశ్వతంగా మార్చివేసేలా, ఆధునిక సదుపాయాలతో కూడిన భారీ మౌలిక వసతుల కల్పనకు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ప్రాజెక్టు కింద రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సెంట్రల్ డివైడర్, ఆధునిక విద్యుత్ దీపాలతో కూడిన సుందరమైన రోడ్డు విస్తరణ పనులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్యే ఆనందరావు ఆదివారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ?ఈ ప్రాజెక్టులో భాగంగా అమలాపురం పట్టణ పరిధిలోని సత్యనారాయణ గార్డెన్స్ నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు, హై స్కూల్ సెంటర్ నుండి కాలేజీ వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సెంట్రల్ డివైడర్‌తో కూడిన రోడ్డు పనులను చేపట్టనున్నారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... "గతంలో అమలాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ పట్టణ సుందరీకరణపై, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై కనీస దృష్టి సారించలేదు. వారు చేయలేని చారిత్రాత్మక అభివృద్ధిని ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే మేము చేసి చూపిస్తున్నాం. పట్టణ ప్రజల దశాబ్దాల కలను నెరవేరుస్తూ రూ. 20 కోట్లతో నూవీ ప్రాజెక్టు ద్వారా డివైడర్లతో కూడిన రహదారుల విస్తరణతో నిర్మిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

?అమలాపురం పట్టణ సమగ్ర వికాసానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి పొంగూరు నారాయణకు ఎమ్మెల్యే ఆనందరావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ దూరదృష్టి, మున్సిపల్ మంత్రి వేగవంతమైన నిర్ణయాల వల్లే ఇంతటి భారీ నిధులు అమలాపురానికి సాధ్యమయ్యాయని కొనియాడారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

?ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొలిరోజు...

**.శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి**



**గుడివాడ అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)** గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొలిరోజు....శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో.... అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని తొలగించాలి

**ప్రజాసంఘాల నిరసనలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అ ధ్యక్షులు బేబీరాణి**



**పెద్దాపురం అక్టోబర్ 11 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** రాజ్యాంగానికి విరుద్ధంగా ఓట్లు తొలగించిన జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దాపురం మెయిన్ రోడ్ లో నిరసన తెలియజేసారు.సీఐటీయ అఖిల భారత ఉపాధ్యక్షురాలు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి బేబీరాణి పాల్గొని ప్రసంగించారు.బీజేపీ - ఆర్ ఎస్ ఎస్ ఏజెంట్ గా ప్రధాన ఎన్నికల అధికారి వ్యవహారిస్తున్నారు అని అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి చేస్తున్న ఓట్ల దొంగతనాన్ని ఒక ఆంగ్ల పత్రిక ప్రచురించిందని అన్నారు.ఒక పథకం ప్రకారం ఓట్ల తొలగింపునకు కేంద్ర కుట్రలో ఎన్నికల కమిషన్ భాగస్వాములు అయ్యారని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా సరే ఓట్లు నమోదు చేయలేదని ఇది ప్రజాస్వామ్యం కి ప్రమాదామని అన్నారు.ఢిల్లీలో జరుగుతున్న ఉద్యమాలను అనిచెయడానికి అప్రకటిత ఏమర్జెన్సిని ప్రకటించిందని అన్నారు. పోలీస్ లతో పాటు ఆర్ ఎస్ ఎస్ గుండాలు కూడా దాడులు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యం ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సూరిబాబు, సీఐటీయూ కార్యదర్శి క్రాంతి కుమార్, గడిగట్ల సత్తిబాబు, గునురి రమణ, కూనిరెడ్డి అప్పన్న, నరసింహామూర్తి, వీరాజు, సుబలక్ష్మి, యాసలపు రమేష్, మరిడియ్య, ఖాజా, పెంటయ్య, నెక్కల అనూష, జిస్విత, సత్యనారాయణ, విశ్వనాథం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో పోలవరం జన సైనికులు..

**జనసేన సీనియర్ నేత కరాటం రాంబాబు ను కలిసిన జనసేన నాయకులు..**



**పోలవరం మీ వార్త అక్టోబర్ 11** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల (2026) నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అడ్‌హాక్ సమన్వయ కమిటీలను నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించేందుకు పోలవరం నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో పోలవరం మండలం నుండి కోటం లక్ష్మణరావు, తెలగం శెట్టి రామప్రసాద్, సిగిలి సీత, సిలం వంశీ, కట్ట నరేష్, వన్మిరెడ్డి సీతయ్య, చీకట్ల సాయికృష్ణ మూర్తి లను పార్టీ అధిష్టానం నియమించడం అభినందనీయమని పోలవరం జనసేన మండల ఆధ్యక్షుడు గునపర్తి చిన్ని అన్నారు. నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో నియమితులైన ప్రతి ఒక్కరికి జనసేన మండల ఆధ్యక్షుడు గునపర్తి చిన్ని శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఆధ్యక్షుడు గునపర్తి చిన్ని తో కలిసి నూతన ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఆదివారం జనసేన సీనియర్ నాయకులు కరాటం రాంబాబు ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.కమిటీ నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

పోలవరం నియోజకవర్గ స్థానిక
ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ
అసెంబ్లీ సమన్యాయకర్తలుగా కారటం సాయి, మెట్టే బుచ్చిరాజు, కోటం లక్ష్మణరావు నియమితులవగా, పోలవరం మండలం నుండి నిర్వహక్ దళ్ లోతెలగం శెట్టి రామప్రసాద్, సిగిలి సీత, సిలం వంశీ, కట్ట నరేష్, వన్మిరెడ్డి సీతయ్య ,సపోర్ట్ టీం లో చీకట్ల సాయికృష్ణ మూర్తి నియమించబడ్డారు .

# బీసీలకు 34% రిజర్వేషన్లకే కట్టుబడి ఉన్నాం

## ఏపీ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 11 ( మీ వార్త ప్రతినిధి )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తాం అని ప్రకటించిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఇంచార్జ్, ఏపీ భవన మరియు కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్, వలవల బాబ్జి ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తామని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా మరోసారి ప్రయత్నిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ కోర్టుల్లో కేసులు వేస్తోందని ఆరోపించారు. జగన్ నేతృత్వంలోని గత ప్రభుత్వం 24% రిజర్వేషన్లకు పరిమితం చేయడం వల్ల 16,800 పదవులను బీసీలు కోల్పోయారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చే తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, ఏపీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ సనగన శ్రీనివాస్ గౌడ్ పట్టణ, మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# అభాగ్యులపాలిట ఆపద్బాంధవులుగా 'ఏలూరు శక్తి' టీమ్..

తల్లి కూతుళ్లకు క్రిస్టియన్ ఛారిటీలో ఆశ్రయం కల్పించిన ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు గారు వారి యొక్క సిబ్బంది

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లాలో మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా ఏలూరు 'శక్తి' టీమ్ విశేష సేవలందిస్తోంది.

ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు గారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న శక్తి టీం బృందం.ఎటువంటి సంరక్షణ లేనివారు, మానసిక స్థితి సరిగా లేని అభాగ్యులను గుర్తించి వారికి అభయం ఇస్తోంది.ఇప్పటివరకు శక్తి టీమ్ చేసిన సేవలు అభినందనీయం.12 మంది అనాథ పిల్లలకు రక్షణ కల్పించడంతో పాటు వారు చదువుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

మానసిక స్థితి సరిగా లేని 05 మందికి ఆశ్రయం కల్పించి పునరావాసం కల్పించింది.

తప్పిపోయిన 11 మంది పిల్లల యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లి దండ్రులు లకు అప్పగించారు

**నేడు మరో తల్లి-కూతురి రక్షణ**

పెదపాడు ప్రాంతం నుంచి వచ్చిన సమాచారం మేరకు. మానసిక స్థితి సరిగా లేక, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఓ తల్లి, కూతురి దయనీయ పరిస్థితిని ఉన్నారు అని ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారికి తెలియ చేయగా వారి యొక్క ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు గారు

వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్ గారు, మహిళా ఎస్.ఐ. శ్రీమతి నాగమణి మరియు శక్తి టీమ్ సభ్యులను అప్రమత్తం చేశారు.

శక్తి టీమ్ తక్షణమే రంగంలోకి దిగి ఆ తల్లి, కూతుళ్లను సురక్షితంగా చేరవేసి స్థానిక క్రిస్టియన్ ఛారిటీ వారి వద్ద ఆశ్రయం కల్పించింది. వారికి అక్కడ అన్ని వసతులు అందేలా చూశారు.

సమాజంలో ఆపదలో ఉన్నవారికి, అభాగ్యులకు మానవతా దృక్పథంతో అండగా నిలుస్తున్న ఏలూరు మహిళా పోలీస్ సిబ్బంది మరియు శక్తి టీమ్ సేవలను పలువురు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు.

మానవతే హ్యూమానిటీగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోంది.





# ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉంది



## టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు

**కుక్కునూరు అక్టోబర్ 11(మి వార్తా ప్రతినిధి)** గొమ్ముగూడెం,మారేడుబాక కుకునూరు, కివ్వాక,దాచారం పంచాయతీల ముఖ్య కార్యకర్తల సమావేశం

కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని కుకునూరు మండలంలో ప్రజలందరూ ఆశీర్వాదం కూటమి నాయకులకే ఉందని టిడిపి మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు వెల్లడించారు. ఏలూరు జిల్లా కుకునూరు మండలంలో ఆదివారం టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గొమ్ముగూడెం, దాచారం, కుక్కునూరు,మారేడుబాక,కివ్వాక గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు నాగు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కుకునూరు మండలం, టిడిపి కంచుకోటగా ఉందని, ప్రతి ఎన్నికల్లో కార్యకర్తలు,నాయకులు బలంగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి మోడీ,బిజెపి నాయకుల తోడ్పాటుతో అమలు చేస్తున్న పథకాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం 24/7 కృషి చేయాలని నాగు పిలుపునిచ్చారు. కూటమి నాయకులు కార్యకర్తలను కలుపుకు పోతాం : జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కుటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అధిష్టానం నిర్ణయించిన విధంగా పనిచేస్తామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ తెలిపారు.సూపర్ సిక్స్ పథకాలే కూటమి అభ్యర్థులను గెలిపిస్తాయి : కోటగిరి సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు,కుకునూరు మండలం

1984 లో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వెంట ఈ మండలం నడిచిందని, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో కృషిచేసిన కుకునూరు మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరూ తెలుగుదేశం వెంట ఉన్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు కూటమి అభ్యర్థులను గెలిపిస్తాయని టిడిపి సీనియర్ నాయకులు,మండల సొసైటీ మాజీ అధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు శాయ శక్తులా కృషి చేస్తాం : జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ,మోదంపురపు వెంకన్న బాబు

జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని జనసేన పార్టీ కుకునూరు మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదంపురపు వెంకన్నబాబు అన్నారు.

మండలంలోని కివ్వక పంచాయతీలో వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందించామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మాచర్ల గంగరాజు, మాజీ వైస్ ఎంపీపీ బోల్లు కృష్ణార్జున రావు, సొసైటీ అధ్యక్షులు రావు శ్రీనివాసరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ పులి శ్రీను, జనసేన మండల నాయకులు చల్లా కోటి, సమయమంతుల లక్ష్మణ స్వామి,గరటం వెంకటరమణ, సీనియర్ నాయకులు సరిహద్దు సత్యనారాయణ, శకపల్లి చందద్రావు, నరేంద్ర రాజు,జెట్టి సూర్యం, పాదం రాము, అంగిరేకుల బాలాజీ, బడుగు మల్లేష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించిన వర్తనపల్లి కాశీ



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 11 ( మీ వార్త ప్రతినిధి )** తాడేపల్లిగూడెం పట్టణంలోని పడాల ముత్యాలంబాపురం, వివిధ వార్డులలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాలలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, జిల్లా నాయకుడు మద్దాల మణికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి తాడికొండ వాసు,అత్తిలి బాబి, శ్రీనివాస్, పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ బాల కనకదుర్గమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్నారని, నవరాత్రులలో అమ్మను దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని అన్నారు.

## అడవి తల్లి బాట 2.0' కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




**రంపచోడవరం అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించిన 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ఒ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాల అభివృద్ధి, రహదారులు సహా మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు సముచిత ప్రాతినిధ్యం, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.

## కోరుకొండ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కోరుకొండ అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులుఏకగ్రీవంగాఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో పుల్లెపు గంగరాజు కాపు గౌరవ అధ్యక్షులు,గొర్రెల రాజు అధ్యక్షులు,కంచుమర్తి దుర్గారావు ఉపాధ్యక్షులు, బొడ్డేటి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు, కుంచే వినోద్ సెక్రటరీ, ఊర సుబ్రహ్మణ్యం కోశాధికారి, సూరిశెట్టి రాంబాబు జాయింట్ సెక్రెటరీ, కుమ్మరి వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారులు, అడివరపు కన్నారావు గౌరవ సలహాదారులు, కడియాల పాపారావు గౌరవ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను పలువురు సభ్యులు చిరుసత్కారం చేసి అభినందనలు తెలిపారు.

## అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** దేవి నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణంలోని 5 మరియు 24వ వార్డులలోని అమ్మవారి ఆలయాలను తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పద్మనాభుని మురళి, గురుజు సూరిబాబు, దొడ్ల బాలాజీ, ముప్పిడి రమేష్, లింగంపల్లి స్వాతి, గంధం గిరి, కేఎస్ఎన్ రాజు మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి

**మచిలీపట్నం అక్టోబర్ 11(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం లో నేతాజీ మిత్రమండలి ఆధ్వర్యంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి కార్యక్రమాన్ని స్థానిక గొడుగుపేటలోని వెంకటేశ్వర కాంప్లెక్స్, కూనపరెడ్డి ట్రస్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, జయప్రకాశ్ నారాయణ దేశంలో గొప్ప సామాజిక సేవకుడిగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బీహార్‌లో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు బియ్యాన్ని సేకరించి గంజి కేంద్రాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. చంబల్ లోయలోని బందిపోటు దొంగలలో పరివర్తన తీసుకొచ్చి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతోందని భావించి, అధికార కేంద్రీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించిన నాయకుడిగా జయప్రకాశ్ నారాయణ చరిత్రలో నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. 1975లో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించిన సమయంలో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు నిర్బంధానికి గురయ్యారని గుర్తుచేశారు. 1977 ఎన్నికల నేపథ్యంలో వివిధ ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకువచ్చి జనతా పార్టీ ఏర్పాటులో జయప్రకాశ్ నారాయణ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆ ఎన్నికల్లో జనతా పార్టీ



విజయం సాధించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బురగడ్డ శ్రీనాధ్ తన సందేశంలో జయప్రకాశ్ నారాయణను గొప్ప సోషలిస్టు నాయకుడిగా అభివర్ణించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వివిధ ప్రతిపక్ష పార్టీలను ఏకం చేయడంలో ఆయన పోషించిన పాత్ర భారత రాజకీయ చరిత్రలో విశేష ప్రాధాన్యత కలిగిందని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణకు నివాళులర్పించిన నేతాజీ మిత్రమండలి నిర్వాహకులకు డాక్టర్ బురగడ్డ శ్రీనాధ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆశయాలు, సేవాతత్పరత, త్యాగనిరతి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, బొడ్డు నాగరాజు, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వెన్నా నాగ ఫణిరాజు, విన్నకోట సుబ్బారావు, వేదాంతం గిరిధర్, శంకర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి
కో–కన్వీనర్, నేతాజీ మిత్రమండలి
మచిలీపట్నం

# ఆరుగొలనులో అట్టహాసంగా అమ్మవారి ఉత్సవ ఊరేగింపు







**తాడేపల్లిగూడెం అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని ఆరుగొలను గ్రామంలోని శ్రీ విజయ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ నూకల బుల్లియ్య, నూకల ధనకృష్ణ బ్రదర్స్ ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. ప్రత్యేక రథంలో అమ్మవారిని కోలాహలంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో గరగ నృత్యాలు, బుట్ట బొమ్మలు, కాళికా వేషాలు, రాజస్థానీ వాయిద్యాలు, గొరిల్లా బొమ్మలు వంటి అద్భుత కళారూపాలతో గ్రామం మొత్తం సందడిగా మారింది. గ్రామస్తులంతా ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు మాజీ సర్పంచ్ నూకల బుల్లియ్య తెలిపారు.

# పాయకరావుపేటలో ఘనంగా దివంగత మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు 71 వ జయంతి

**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 11:** దివంగత మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు 71 వ జయంతి వేడుకలు ఆదివారం పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా ఆఫీసు వద్ద ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను వైసిపి నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పంచాయతీ తాజా మాజీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు జగతా శ్రీను, పార్టీ సీనియర్ నాయుకులు కొసిరెడ్డి నాగసూరి, పార్టీ స్టూడెంట్ వింగ్



టౌన్ ప్రెసిడెంట్ కోసూరి మధు, మైనారిటీ విభాగం సభ్యులు ఎస్ కె సలీమ్, ఎంపిపి స్కూల్ వైస్ ఛైర్మన్ మాడుగుల రమణ, ఎస్సీ సెల్ సభ్యులు గల్లా నాగు, కాళ్ల నూకరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మాతను దర్శించుకున్న వైసిపి నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను

**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 11 :** దసరా నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఆదివారం పట్టణంలోని పలుచోట్ల దుర్గ మాత అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ దుర్గా దేవి ఆలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట పంచాయతీ తాజా మాజీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను మాట్లాడుతూ... దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యులు జగతా శ్రీను, మోహన్, కోసూరు మధు, మాడుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.



## తాండవ ఇరిగేషన్ గేటు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 11 :** పాయకరావుపేటలోని తాండవ షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న తాండవ ఇరిగేషన్ గేటు వద్ద ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానిక విఆర్వో గెడ్డం సతీష్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నక్కపల్లి సీహెచ్‌సీ మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, నలుపు రంగు బనియన్‌పై జపనీస్ అక్షరాలు, పురుషుడి బొమ్మ ముద్రించి ఉన్నాయని, నలుపు రంగు ఆప్ నిక్కరు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు 9440796106, 9347633643, 8328580990 ఈ నెంబర్లనుకు సమాచారం తెలియజేయాలని పోలీసులు కోరారు.

## పాయకరావుపేటలో పోలింగ్ బూత్‌లు తనిఖీ చేసిన అధికారులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 11 :** అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట మండలంలో అధికారులు పోలింగ్ బూత్‌ల తనిఖీలు చేశారు. పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సిఐ ఎం వినోద్ బాబు, తహసీల్దారు ఎస్ఎ మహేశ్వరరావు, ఎంపిడిఓ బి శరత్ బాబు, ఆర్ఐ త్రినాథ్ సంయుక్తంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని మొత్తం 91 పోలింగ్ బూత్‌లకు గాను 64 బూత్‌లను, 24 గ్రామ పంచాయతీలకు గాను 17 పంచాయతీలను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రహరీ గోడలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, భవనాల స్థితిగతులు, ఫర్నిచర్, ఇతర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక సదుపాయాల వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లోనూ తనిఖీలు పూర్తి చేసి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

## బీసీలకు 34% రిజర్వేషన్లకే కట్టుబడి ఉన్నాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి హర్షం తెలిపిన పెదన బీసీ నేతలు

పెదన మండలం కూడూరు బిసి నాయకులు శొంఠి రామ్మోహన్



**పెదన , అక్టోబర్ 11 ( మీ వార్త ప్రతినిధి )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తాం అని ప్రకటించిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ పెదన మండలం కూ దూరు బిసి నాయకులు శొంఠి రామ్మోహన్ తెలియజేశారు. టీడీపీ కార్యాలయంలో ఆధ్వర్యంలోబీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శొంఠి రామ్మోహన్ మాట్లాడుతూ బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తామని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా మరోసారి ప్రయత్నిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ కోర్టుల్లో కేసులు వేస్తోందని ఆరోపించారు. జగన్ నేతృత్వంలోని గత ప్రభుత్వం 24% రిజర్వేషన్లకు పరిమితం చేయడం వల్ల 16,800 పదవులను బీసీలు కోల్పోయారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చే తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

వైసీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు



తాడేపల్లిగూడెం, అక్టోబర్ 11 (మీ వార్త ప్రతినిధి)రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు తాడేపల్లిగూడెం వైసీపీ కార్యాలయంలో రానున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై చర్చించి, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గొర్రెల శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజినెస్

# వెండి భారీ పతనం.. అసలు కారణం ఇదే!




సాధారణంగా బంగారం, వెండి అంటే చాలామందికి ఇష్టం. కొందరు ఆభరణాల కోసం కొనుగోలు చేస్తే.. మరికొందరు భవిష్యత్తులో మంచి లాభాలు వస్తాయనే ఆశతో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా బంగారంతో పోలిస్తే వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. దీంతో వెండిలో పెట్టుబడి పెట్టినవారు ఆందోళన చెందుతున్నారు. గతంలో మంచి రాబడులు ఇచ్చిన వెండి ఇప్పుడు ఎందుకు తగ్గుతోంది? అసలు ధరల పతనానికి కారణాలేంటి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**అందుకే వెండికి డిమాండ్**

వెండిని మనం సాధారణంగా ఆభరణాలు, పూజా సామగ్రి, పట్టీలు, మెట్టెలు, దేవుడి విగ్రహాలు, గ్లాసులు వంటి వస్తువుల తయారీలో ఉపయోగిస్తుంటాం. అయితే.. వెండికి డిమాండ్ పెరగడానికి ఇవే ప్రధాన కారణాలు కావు. పారిశ్రామిక రంగంలో కూడా వెండిని విస్తృతంగా వినియోగించడంతో వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ విద్యుత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ చిప్‌లు, డేటా సెంటర్లు వంటి రంగాల్లో వెండి కీలక పాత్ర పోషిస్తుంది. వెండికి విద్యుత్‌ను సమర్థవంతంగా ప్రసారం చేసే లక్షణం ఉండటంతో అనేక ఎలక్ట్రానిక్ పరికరాల్లో దీన్ని ఉపయోగిస్తారు. అందువల్ల పారిశ్రామిక రంగంలో డిమాండ్ పెరిగినా, తగ్గినా వెండి ధరలపై ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్లలో జరిగే మార్పులు కూడా వెండి ధరలను ప్రభావితం చేస్తాయి.

**బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం**

ఇటీవల బంగారం, వెండి ధరల మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర సుమారు 3 శాతం తగ్గగా, వెండి ధర ఏకంగా 16 శాతం పడిపోయింది. గత ఆరు నెలల్లో వెండి 20.14 శాతం, గత నెలలో 8.14 శాతం తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. పరిశ్రమల్లో వెండి వినియోగం తగ్గితే.. భవిష్యత్తులో వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంటుందని పెట్టుబడిదారుల్లో ఆందోళన కలుగుతోంది. అమెరికా డాలర్ బలపడటం కూడా వెండి ధరలను ప్రభావితం చేయవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి సాధారణంగా డాలర్లలో ట్రేడవుతుంది. డాలర్ బలపడినప్పుడు ఇతర కరెన్సీలు ఉపయోగించే కొనుగోలుదారులకు వెండి ఖరీదుగా మారే అవకాశం ఉంటుంది. దీంతో డిమాండ్‌పై ప్రభావం పడవచ్చు.

**ఈ రోజు వెండి ధరలు**

వెండి రేటు గత వారం రోజులుగా స్థిరంగా ఉంది. దీంతో కేజీ సిల్వర్ ధర హైదరాబాద్, విజయవాడలలో రూ.2.45 లక్షల వద్ద ఉంది. ఢిల్లీలో కేజీ వెండి రేటు రూ.2.40 లక్షల వద్ద ఉంది.

# ఆన్‌లైన్ షాపింగ్ జోరు..

## 48 గంటల్లో రూ.24,000 కోట్ల సేల్స్!



దసరా, దీపావళి వంటి పండుగల సీజన్ వచ్చిందంటే చాలు.. కొత్త బట్టలు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు లాంటి వస్తువులు కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. ముఖ్యంగా.. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ డీల్స్ అందుబాటులో ఉండటంతో షాపింగ్ చేసేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈసారి కూడా పండుగల సేల్స్‌లో ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలు ప్రారంభించిన సేల్స్‌కు వినియోగదారుల నుంచి భారీ స్పందన లభించింది. కేవలం 48 గంటల్లోనే (రెండు రోజుల్లో) ఏకంగా రూ.24,200 కోట్ల విలువైన వస్తువులు అమ్ముడైనట్లు రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదిక వెల్లడించింది.

**రెండు రోజుల్లోనే..**

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, జియో వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పండుగల సేల్స్ ప్రారంభం కావడంతో ఆన్‌లైన్ షాపింగ్ ఊపందుకుంది. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం.. మొదటి రెండు రోజుల్లోనే దేశవ్యాప్తంగా సుమారు 6 కోట్ల నుంచి 6.5 కోట్ల మంది వినియోగదారులు ఈ సేల్స్‌లో పాల్గొన్నారు. వీరు మొత్తం 8 కోట్ల నుంచి 9 కోట్ల వరకు ఆర్డర్లు చేసినట్లు అంచనా. సాధారణ రోజుల్లో జరిగే వ్యాపారంతో పోలిస్తే ఈ రెండు రోజుల్లో నమోదైన అమ్మకాలు సుమారు ఆరు రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం. అంటే, పండుగల సమయంలో ఆన్‌లైన్ షాపింగ్‌కు ప్రజలు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు.. నిత్యావసరాలు, ఇతర వస్తువులను తక్కువ సమయంలో ఇంటికి చేర్చే క్విక్ కామర్స్ సేవలకు కూడా డిమాండ్ పెరిగింది. ఈ విభాగంలో సాధారణ రోజులతో పోలిస్తే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక వ్యాపారం నమోదైనట్లు నివేదిక పేర్కొంది.

**స్మార్ట్‌ఫోన్ సేల్స్ ఇలా**

ఈ పండుగల సేల్స్‌లో స్మార్ట్‌ఫోన్లు అత్యధిక అమ్మకాలు సాధించిన ఉత్పత్తులుగా నిలిచాయి. కొత్త ఫోన్లు కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ డిస్కౌంట్లు, పాత ఫోన్లపై ఎక్స్ఛేంజ్ ఆఫర్లు అందుబాటులో ఉండటంతో చాలామంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. నివేదికలో వెల్లడైన.. మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్ల వాటా 38 నుంచి 40 శాతం వరకు ఉంది. వీటి విలువ సుమారు రూ.9,100 కోట్ల నుంచి రూ.9,600 కోట్లుగా అంచనా వేశారు.

**గృహోపకరణాలకు డిమాండ్**

స్మార్ట్‌ఫోన్ల తర్వాత కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు మంచి అమ్మకాలను నమోదు చేశాయి. టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులను కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపించారు. ఈ విభాగం మొత్తం అమ్మకాల్లో 25 నుంచి 27 శాతం వాటాను దక్కించుకున్నట్లు నివేదిక అంచనా వేసింది. వీటి అమ్మకాల విలువ సుమారు రూ.6,000 కోట్ల నుంచి రూ.6,500 కోట్ల వరకు ఉంది.

**ఫ్యాషన్ ఉత్పత్తుల సేల్స్**

కొత్త బట్టలు, చెప్పులు, ఇతర ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లు కూడా జోరుగా సాగాయి. మొత్తం అమ్మకాల్లో.. ఫ్యాషన్ విభాగం 15 నుంచి 18 శాతం వాటాను పొందినట్లు అంచనా. ఈ విభాగం ద్వారా.. సుమారు రూ.3,630 కోట్ల నుంచి రూ.4,350 కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు నివేదిక పేర్కొంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో అందుబాటులో ఉండే ఫ్యాషన్ దుస్తులకు చిన్న పట్టణాల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది.

**చిన్న పట్టణాల్లోనూ కూడా..**

గతంలో ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువగా మెట్రో నగరాలకే పరిమితమై ఉండేది. కానీ ఇప్పుడు టైర్-2 నగరాలు, చిన్న పట్టణాల్లోనూ ఈ-కామర్స్ వినియోగం పెరుగుతోంది. ఇంటి వద్దకే వస్తువులు డెలివరీ కావడం, ధరలను పోల్చి చూసుకునే అవకాశం ఉండటం, ఆన్‌లైన్ ఆఫర్లు అందుబాటులో ఉండటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

## గ్రీన్ కార్డు ప్రోగ్రామ్ సస్పెన్షన్‌పై స్పందించిన ఇన్ఫోసిస్




ఇంటర్నెట్ డెస్క్: అర్హులైన విదేశీ కార్మికులకు గ్రీన్‌కార్డు కోసం కంపెనీలు స్పాన్సర్ చేయడానికి వీలు కల్పించే పర్మ్ కార్యక్రమం నుంచి అమెరికా తమను సస్పెండ్ చేయడంపై ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్పందించింది. ఈ నిర్ణయం తమ కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం చూపదని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపనీ వెల్లడించింది. 'ట్రంప్ సర్కారు పర్మ్ ప్రోగ్రాం నుంచి ఇన్ఫోసిస్‌ను సస్పెండ్ చేసింది. ఇది కంపెనీ కార్యకలాపాలపై పెద్దగా ప్రభావం చూపదని భావిస్తున్నాం. అమెరికాలో సాంకేతికతకు, ఆవిష్కరణలకు, స్థానిక ఉద్యోగాల నియామకాలకే కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అమెరికాలో వర్తించే నిబంధనలకు, చట్టాలన్నింటికీ కట్టుబడి ఉన్నాం" అని ఇన్ఫోసిస్ తెలిపింది. హెచ్-1బీ వీసా ఉద్యోగులకు గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కంపెనీలను అనుమతించే పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్) నుంచి మైక్రోసాఫ్ట్, టాటా, ఇన్ఫోసిస్, విప్రో సహా మొత్తం 8 దిగ్గజ ఐటీ కంపెనీలను అమెరికా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, గత కొన్నేళ్లుగా భారత ఐటీ కంపెనీల గ్రీన్ కార్డు దరఖాస్తులను గణనీయంగా తగ్గించినట్లు టెక్ వర్గాలు చెబుతున్నాయి. యూఎస్ ఆర్థిక సంవత్సరం-26లో టీసీఎస్ కేవలం 2 పర్మ్ దరఖాస్తులు మాత్రమే సమర్పించడం గమనార్హం.

# మూడో టీ20లో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ
# సిరీస్‌లో 2-1 ఆధిక్యం

**మూడో టీ20లో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం**
**14 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 2-1 ఆధిక్యం**
**విరుచుకుపడ్డ అభిషేక్ శర్మ (69), ఇషాన్ కిషన్ (37)**
**మూడు వికెట్లతో రాణించిన అర్ష్‌దీప్ సింగ్**




ఈ నెల 14న హైదరాబాద్‌లో ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటర్లు, ఆ తర్వాత బౌలర్లు సమష్టిగా రాణించడంతో భారత్ గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 223 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 69; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 37) తోడవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తిలక్ వర్మ (28), నితీశ్ కుమార్ రెడ్డి (21), అక్షర్ పటేల్ (20) కూడా కీలక పరుగులు జోడించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్, షమార్ స్ప్రింగర్, షమార్ జోసెఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. 224 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్ (5)ను అర్ష్‌దీప్ సింగ్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. అయితే, షిమ్రాన్ హెట్మెయర్ (43), కమిల్ పూరన్ (42) దూకుడుగా ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో విండీస్ లక్ష్యానికి దూరమైంది. చివర్లో షమార్ స్ప్రింగర్ (11 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా, నమన్ ధీర్ 2 వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఒక జట్టు లక్ష్యాన్ని కాపాడుకోవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌కు మంచు ప్రభావం పెద్దగా లేకపోవడం భారత బౌలర్లకు కలిసొచ్చింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఆ 'నలుగురు కలిసి' 600 వికెట్లు..
## ఆసీస్ బౌలర్ల సరికొత్త చరిత్ర!



ఆస్ట్రేలియా ప్రఖ్యాత బౌలింగ్ చతుష్టయం టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. పేసర్లు పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయన్‌లతో కూడిన ఈ బృందం.. కలిసి ఆడిన టెస్టుల్లో 600 వికెట్లు పడగొట్టిన తొలి బౌలింగ్ బృందంగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికాతో డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ టెస్టు ప్రారంభానికి ముందు ఈ నలుగురు బౌలర్లు కలిసి 37 టెస్టుల్లో 599 వికెట్లు తీశారు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టడం ద్వారా తమ 38వ టెస్టులో 600 వికెట్ల మైలురాయిని దాటారు. ఈ 38 మ్యాచుల్లో కమ్మిన్స్ అత్యధికంగా 160 వికెట్లు పడగొట్టగా, స్టార్క్ 155, హాజిల్‌వుడ్ 152, లైయన్ 140 వికెట్లతో తమ వంతు పాత్ర పోషించారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే బృందంగా ఆడుతూ 600 వికెట్ల మైలురాయిని దాటిన తొలి బౌలింగ్ చతుష్టయం ఇదే కావడం విశేషం. వీరి తర్వాత రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్‌కు చెందిన జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్, బెన్ స్టోక్స్, మొయిన్ అలీల చతుష్టయం 34 టెస్టుల్లో కలిసి 433 వికెట్లు మాత్రమే తీసింది. దీన్నిబట్టి ఆసీస్ బౌలర్ల ఆధిపత్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు మాట్ రెన్షా సెంచరీతో 390 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను ఈ నలుగురు బౌలర్లు కట్టడి చేశారు. కమ్మిన్స్ మూడు వికెట్లు తీయగా, హేజిల్‌వుడ్, లైయన్ చెరో రెండు వికెట్లు, స్టార్క్ ఒక వికెట్ పడగొట్టారు. దీంతో దక్షిణాఫ్రికా 197 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

## స్పోర్ట్స్

# మరోసారి చెలరేగిన ఫర్హాన్, సదాకత్.. పాక్ ఘన విజయం




స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను పాక్ మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచిన ఆతిథ్య జట్టు.. ఇవాళ జరిగిన రెండో మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో చెలరేగిన పాక్ ఆటగాళ్లు సాహిబ్‌జాదా ఫర్హాన్, మాజ్ సదాకత్ రెండో మ్యాచ్‌లోనూ విజృంభించారు. తొలి మ్యాచ్‌లో తృటిలో సెంచరీ మిస్ (89) చేసుకున్న ఫర్హాన్ రెండో టీ20లోనూ భారీ అర్ధ సెంచరీ సాధించాడు. తొలి మ్యాచ్‌లో మెరుపు అర్ధ సెంచరీ (50) చేసిన మాజ్ సదాకత్ రెండో టీ20లో నాలుగు పరుగుల తేడాతో (96) సెంచరీని చేజార్చుకున్నాడు. ఫర్హాన్, సదాకత్ చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో ఫకర్ జమాన్ (22), హసన్ నవాజ్ (19 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. లంక బౌలర్లలో తీక్షణ, ఎషాన్ మలింగ, షనక తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక చేతులెత్తేసింది. 74 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లలో ఇమ్రాన్ రంధవ (4-0-11-3) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సల్మాన్ మిర్జా 2, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని నామమాత్రపు చివరి టీ20 అక్టోబర్ 13న జరగనుంది.